యూజీడీ పైపులైన్ పనులు ప్రారంభం



యూజీడీ పైపులైన్ పనులను ప్రారంభించిన అనంతరం బస్తీ నాయకులతో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం చరబండరాజు నగర్‌లో రూ.10లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు చరబండరాజునగర్ బస్తీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంద్ర సునీల్ కుమార్, జనరల్ సెక్రెటరీ సీహెచ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.29 కోట్లతో నాలా విస్తరణ పనులు



జడ్సీతో సమావేశంలో కార్పొరేటర్ సబీహా బేగం, సఫ్దర్‌నగర్ వాసులు

అల్లాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేటర్, ఎస్ఎన్‌డీపీ పథకం కింద నాలా విస్తరణ కోసం రూ.29 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే గురువారం జడ్సీ సమక్షంలో స్థానికులతో చర్చించి విస్తరణ పనులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నాలా వెడల్పు 8 మీటర్లుగా నిర్ణయించినట్లు సబీహా బేగం వెల్లడించారు. నాలా విస్తరణలో భాగంగా ఎవరికైనా ఇళ్లకు నష్టం వాటిల్లితే పరిహారం అందేలా చూస్తామని జడ్సీ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో సఫ్దర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, షేక్ రఫీక్, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

జింకలవాడలో పర్యటించిన కార్పొరేటర్



కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఫతేనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడలో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పర్యటించారు. బస్తీకి వచ్చిన కార్పొరేటర్‌కు బస్తీ సంక్షేమ సంఘం నాయకులు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. స్థానిక కమ్యూనిటీ హాలు భవన ప్రహరీ గోడ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దానిని పునర్నిర్మించి కొత్తగా ఏర్పాటు చేసి లోపల సీసీ రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేశారు. బస్తీని ఆనుకుని ఉన్న 150 గజాల స్థలంలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ బస్తీ నాయకులు విన్నవించిన సమస్యల పరిష్కారం కోసం ఎస్టిమేషన్లు తయారు చేయించి నిధులు మంజూరు చేయించే విధంగా ఎమ్మెల్యే కృష్ణారావును కోరనున్నట్లు తెలిపారు.

మద్యం మత్తులో భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి



నాగరాజు (ఫైల్)

బాలానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవజీవన్‌నగర్ (గీతానగర్)లో బుధవారం రాత్రి జరిగింది. బాలానగర్ సీఐ టి.నర్సింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. వైజాగ్‌కు చెందిన పాతరపల్లి నాగరాజు(44) కొన్ని సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి బాలానగర్ గీతానగర్‌లో లేథ్ మిషన్ వర్క్స్ పేరుతో వర్క్ షాపును నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి స్థానికంగా ఉన్న ఓ వైన్ షాపులో మద్యం తాగాడు. అక్కడి నుంచి వర్క్ షాపు వద్దకు వచ్చిన నాగరాజు మరోసారి షాపులోనే మద్యం తాగాడు. భవనం రెండో అంతస్తులో టాయిలెట్స్ ఉండడంతో మూత్ర విసర్జన కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుంచి వెళ్లాడు. మద్యం మత్తులో ఉండడం, రెండో అంతస్తులో రెయిలింగ్ లేకపోవడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయమైంది. కిందపడిన నాగరాజును స్థానికులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు ఎస్సై మహ్మద్ హాజీమియా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఊరెళ్తున్నారా?.. జాగ్రత్తలు తప్పనిసరి



ఏసీపీ నరేశ్‌రెడ్డి

బాలానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి సూచించారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. నేరాల నియంత్రణకు బస్తీలలో, వీధుల్లో గస్తీ పెంచామన్నారు. ప్రజలు కూడా తమ కాలనీలు, ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే సురక్షితంగా ఉండవచ్చని ఆయన సూచించారు.

ఊరెళ్లే వారికి సూచనలు..

- పండుగకు ఊరెళ్తే ఇంటిని గమనించమని పక్కింటి వారికి చెప్పండి. స్థానిక పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలి.
- ద్విచక్ర వాహనాలు, కార్లను ఇంటి గేటు ఆవరణలోనే పార్కు చేసి తాళం వేసి ఉంచాలి.
- ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఏర్పాటు చేసుకుంటే మరీ మంచిది.
- బంగారు నగలు, డబ్బులు, విలువైన డాక్యుమెంట్లను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకుంటే మంచిది.
- ఇంట్లోని బీరువా, లాకర్ల తాళాలు వెంట తీసుకువెళ్లాలి. ఇంటి తాళం వేసిన తరువాత తాళం కనిపించకుండా కర్టెన్ వేసి ఉంచాలి.
- హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్‌నెట్ అనుసంధానంతో మొబైల్ నుంచే ఇంటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి.
- రద్దీగా ఉండే బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు బ్యాగులు, విలువైన సామగ్రిని తమ వద్దనే జాగ్రత్త చేసుకోవాలి.
- ఇంటి పరిసరాలు, వీధుల్లో అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఫతేనగర్ జింకలవాడలో అమ్మవారికి పూజలు నిర్వహించిన కార్పొరేటర్‌తో స్థానిక నాయకులు



ఫతేనగర్ జవహర్‌నగర్ కనకదుర్గ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు



భవానీ దీక్ష తీసుకున్న వారికి భిక్ష అందజేస్తున్న దాతలు

జగన్మాతకు ఘన పూజలు

బాలానగర్/ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆలయాలు, బస్తీలలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో నిర్వహించే పూజల్లో కొందరు ముఖ్య నేతలు పాల్గొంటుండడంతో మండపాలు, ఆలయాల వద్ద రద్దీ నెలకొంటోంది. దేవీ నవరాత్రుల సందర్భంగా ఈ ఏడాది చిన్న పిల్లల నుంచి కాలేజీ విద్యనభ్యసించే యువత భవానీ దీక్షలు తీసుకోవడం విశేషం. చేతికి మట్టి గాజులు, కాళ్లకు పసుపు పారాణి, నుదుట కుంకుమ, చేతికి అమ్మవారి దీక్షా కంకణంతో సాంప్రదాయబద్ధంగా బస్సుల్లో, ఆలయాల వద్ద యువతులు తిరుగుతుంటే ఎంతో ముచ్చటేస్తుందని స్థానికులు అంటున్నారు. కాలేజీ కుర్రాళ్లు సైతం భవానీ దీక్ష తీసుకున్న తరువాత ఎరుపు రంగు దుస్తుల్లో నిత్యం అమ్మవారి భక్తి గీతాలు వింటూ ఉండటాన్ని చూసి వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఇందిరానగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గిరిప్రసాద్

పూజలు చేసిన ఎమ్మెల్యే..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో దేవీ నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రుల సందర్భంగా మూసాపేటలోని పలు అమ్మవారి మండపాల్లో అమ్మవారిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



రాజీవ్‌గాంధీ నగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు అసిస్టెంట్ మేనేజర్(ఎలక్ట్రికల్) ఎం.రాజశేఖర్ గురువారం పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో నేజ శ్రీనివాసరావు, కేఎస్ రాజు, సురేశ్, కిషోర్, భార్గవ, ప్రింటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ



దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాధవరం కాంతారావు తదితరులు



ఓల్డుబోయినపల్లి బీజేపీ కార్యాలయంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

ఫతేనగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పండిట్ అనే బిరుదుతో ప్రసిద్ధికెక్కిన ఏకైక వ్యక్తి దీన్‌దయాల్ ఉపాధ్యాయ అని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, మూసాపేట్ కార్పొరేటర్ కే.మహేందర్, సీనియర్ నాయకుడు పద్మయ్య, ఫతేనగర్ మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డుబోయినపల్లిలో..

ఓల్డుబోయినపల్లి: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మానవతావాద భావజాలాన్ని, హిందుత్వం, సనాతన ధర్మాన్ని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఓల్డుబోయినపల్లి బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింగ్, అశోక్, రమేష్, శేఖర్, హర్జీత్‌సింగ్, సందీప్‌సింగ్, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోజంతా వర్షం.. వాహనదారులకు తప్పని తిప్పలు



రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్ నుంచి జేఎన్‌టీయూ వైపు స్తంభించిన ట్రాఫిక్

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వర్షం కారణంగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉదయం, సాయంత్రం ఆఫీసులకు వెళ్లేటప్పుడు, తిరిగి ఇంటికి చేరుకునేటప్పుడు టూవీలర్స్‌పై రాకపోకలు సాగించిన వారు తడిచిపోయారు. మధ్యాహ్నం కాస్త తెరిపి ఇచ్చినా సాయంత్రం 5 గంటల నుంచి కాస్త ఎక్కువైంది. కైత్లాపూర్ ఆర్వోబీ నుంచి వచ్చిన వాహనదారులతో మూసాపేట్ వైపు వాహనాలు బారులుతీరాయి. ఇక హైటెక్‌సిటీ పరిసర ప్రాంతాల నుంచి రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్ దిగగానే జేఎన్‌టీయూ చౌరస్తా వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది. ప్రాముఖ్యత ఉన్న మార్గాల్లో కనీసం ఒక్క ట్రాఫిక్ పోలీస్ కనిపించిన దాఖలాలు లేవు. దానికి తోడు యూ టర్న్‌ల వద్ద బస్సులు, ఇతరత్రా ప్రైవేటు వాహనాలు మలుపు తిప్పుకోవడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

అభివృద్ధి పనుల పరిశీలన



హబీబ్‌నగర్‌లో పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో రాజీపడకుండా చూడాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ హబీబ్‌నగర్‌లో జరుగుతున్న వర్షపునీటి కాల్వ, భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. గతంలో ఉన్న ఇబ్బందులు త్వరలో తీరనున్నాయని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. పనులు పూర్తయి ఆ మార్గం ప్రజలకు వినియోగంలోకి తెచ్చే వరకు అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదుల్, షరీఫ్, కాజా, మియా తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ కుంట పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కాలనీవాసులు

బతుకమ్మ కుంట పనుల పరిశీలన

కూకట్‌పల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లచెరువులో బతుకమ్మ కుంట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్లచెరువును శేషాద్రినగర్ కాలనీవాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణారావు చొరవతో నల్లచెరువుకు పూర్వవైభవం వచ్చిందన్నారు. చెరువు మంచినీటితో కళకళలాడుతుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కూకట్‌పల్లి బతుకమ్మకు ఎంతో విశిష్టత ఉందన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం కుంటను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, యాదగిరిరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్, న్యాయవాదులు

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్‌లు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూనియర్ న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హనుమంతరావు హామీఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు తులసి రామ్, గిరీష్, శ్యామ్, సూర్య, సురేష్‌కుమార్, మహేంద్, నరేష్, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవంలో న్యాయమూర్తి వెంకటేశ్వరరావు



బతుకమ్మ ఆడుతున్న న్యాయవాదులు, ఉద్యోగులు



కేపీహెచ్‌బీ సర్దార్‌పటేల్‌నగర్‌లో బతుకమ్మ సంబరాల్లో మహిళలు

వైభవంగా బతుకమ్మ వేడుకలు



కూకట్‌పల్లి బీజేపీ ఆఫీస్ రోడ్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. బతుకమ్మల ప్రారంభోత్సవానికి 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వరరావు హాజరై గౌరమ్మకు పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ సంబరాల్లో ఉమెన్ అడ్వకేట్స్, ఉద్యోగులు పాల్గొని ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, భీమయ్య, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కేపీహెచ్‌బీ సర్దార్‌పటేల్‌నగర్‌లో బతుకమ్మ సంబరాల్లో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ భక్తిశ్రద్ధలతో ఆడిపాడారు.



వేడుకల అనంతరం ఏసీపీ నరేశ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న మహిళా పోలీసులు

బతుకమ్మ వేడుకల్లో పోలీసులు..

బాలానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలను కాపాడటంలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సైబరాబాద్ కమిషనర్ సూచనలతో బాలానగర్ జోన్, బాలానగర్ డివిజన్ పరిధిలో ఉన్న బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న మహిళా పోలీసులు ఐడీపీఎల్ చౌరస్తాలోని ఎంపీఆర్ గార్డెన్‌లో ఒక్కచోటకు చేరి బతుకమ్మ పాటలతో ఆడి వేడుకలు చేసుకున్నారు. బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో నాలుగు పోలీస్ స్టేషన్ల, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీఆర్ గార్డెన్‌కు బతుకమ్మను తీసుకువస్తున్న పోలీసులు



బతుకమ్మల కూర్పును చూసి మహిళా పోలీసులను అభినందిస్తున్న ఏసీపీ నరేశ్‌రెడ్డి



కూకట్‌పల్లి బీజేపీ ఆఫీస్ రోడ్డు హనుమాన్ ఆలయం వద్ద బతుకమ్మలతో మహిళలు

ఆర్‌టీఓ చలాన్ పేరుతో ఏపీకే లింక్‌లు..

ఇద్దరి నుంచి రూ.6.08 లక్షలు కాజేత



ఆర్‌టీఓ చలాన్ పేరుతో వచ్చిన సందేశం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మీ వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని.. వెంటనే చెల్లించాలంటూ ఆర్‌టీఏ చలాన్ పేరుతో ఏపీకే లింక్‌లు పంపిన సైబర్ నేరగాళ్లు ఇద్దరు నగరవాసుల నుంచి రూ.6.08 లక్షలు కాజేశారు. బేగంబజార్‌కు చెందిన వ్యక్తి(50)కి వాట్సాప్ ద్వారా సైబర్ నేరగాళ్లు సందేశం పంపారు. మీ వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని, వెంటనే చెల్లించేందుకు దిగువ ఇచ్చిన ఆర్‌టీఓ చలాన్ ఏపీకే లింక్‌ను క్లిక్ చేయాలని సూచించారు. ఇది నిజమని నమ్మిన బాధితుడు లింక్ తెరవగా.. ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ. 5.08 లక్షలు వేరే ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. మరో సంఘటనలో గడ్డిఅన్నారం ప్రాంతానికి చెందిన వ్యక్తి (43)కి పెండింగ్ చలాన్లు చెల్లించాలని, సైబర్ నేరగాళ్లు ఏపీకే లింక్‌ను పంపారు. లింక్ తెరిచిన తర్వాత ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ.లక్ష వేర్వేరు ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు, కరెంట్ బిల్లులు చెల్లించాలంటూ సైబర్ నేరగాళ్లు పంపుతున్న ఏపీకే ఫైల్స్‌ను తెరవవద్దని సైబర్ క్రైం అధికారులు సూచిస్తున్నారు.



పీజేఆర్‌నగర్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. గురువారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్, ప్రహరీ గోడ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న కాంపౌండ్ పనులు కూడా నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, జి.రవి, షౌకత్‌అలీమున్నా, ముజీబ్, అగ్రవాసు, సిద్దయ్య, మహేష్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మంజీరా పైపులైన్ రోడ్డులో పర్యటిస్తున్న విద్యుత్ అధికారులు

విద్యుత్ అధికారుల బస్తీ బాట

చందానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని గచ్చిబౌలి డీఈ యాదగిరి సూచించారు. చందానగర్ డివిజన్ తారానగర్ పైపులైన్ రోడ్డులో గురువారం బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు అంచున ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని పలువురు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్తంభాలకు కేబుల్ వైర్లను కట్టడంతో ప్రమాదకరంగా మారుతున్నాయని, వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. డీఈ యాదగిరి మాట్లాడుతూ.. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని, సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఊడీఈ శివకృష్ణ ప్రసాద్, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.



నాలాలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న సిబ్బంది

నాలాలో పిచ్చిమొక్కల తొలగింపు

చందానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ రాజేందర్‌రెడ్డినగర్ కాలనీలోని నాలాలో ఉన్న మొక్కలను గురువారం హైడ్రా సిబ్బంది తొలగించారు. నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేయడంతో కుచించుకుపోయింది. మరోవైపు పిచ్చిమొక్కలు వర్షం నీటికి అడ్డంకిగా మారడంతో వరద నీరు ఇళ్లలోకి చేరుతోంది. దీంతో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, హైడ్రా కమిషనర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా హైడ్రా సిబ్బంది తొలగించారు

1, 2 తేదీల్లో సాయిదత్త
గణపతి ఆలయంలో విజయదశమి వేడుకలు

రాయదుర్గం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విజయదశమి వేడుకల్లో భాగంగా గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో అక్టోబరు 1, 2 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటలకు సాయిబాబాకు కాగడ హారతి, 7.30 నుంచి 9 గంటల వరకు గణపతి, దత్తాత్రేయకు పంచామృతాభిషేకం, లలితా సహస్రనామం, సాయిగీత మాలిక, సాయి చాలీసా, లక్ష్మీ, అష్టోత్తరములు, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, భక్తులకు అన్నప్రసాద వితరణతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తిరునక్షత్ర పూజలు



స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం స్వామివారి తిరునక్షత్రం సందర్భంగా విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉదయం 108 సుగంధ నదీజాలలతో కూడిన ద్రవ్యాలు, మధు,ఫలరసాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. వేద పాఠశాల విద్యార్థులు పారాయణం నిర్వహించారు. సామూహిక సహస్రన నామార్చన జరగగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీవో చలాన్ పేరుతో ఏపీకే లింక్‌లు

● ఇద్దరి నుంచి రూ.6.08 లక్షలు కాజేత



ఆర్టీవో చలాన్ పేరుతో వచ్చిన సందేశం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మీ వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని.. వెంటనే చెల్లించాలంటూ ఆర్టీవో చలాన్ పేరుతో ఏపీకే లింక్‌లు పంపిన సైబర్ నేరగాళ్లు ఇద్దరు నగరవాసుల నుంచి రూ.6.08 లక్షలు కాజేశారు. బేగంబజార్‌కు చెందిన వ్యక్తి(50)కి వాట్సాప్ ద్వారా సైబర్ నేరగాళ్లు సందేశం పంపారు. మీ వాహనంపై పెండింగ్ చలాన్లు ఉన్నాయని, వెంటనే చెల్లించేందుకు దిగువ ఇచ్చిన ఆర్‌టీఓ చలాన్ ఏపీకే లింక్‌ను క్లిక్ చేయాలని సూచించారు. ఇది నిజమని నమ్మిన బాధితుడు లింక్ తెరవగా... ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ. 5.08 లక్షలు వేరే ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. మరో సంఘటనలో గడ్డిఅన్నారం ప్రాంతానికి చెందిన వ్యక్తి (43)కి పెండింగ్ చలాన్లు చెల్లించాలని, సైబర్ నేరగాళ్లు ఏపీకే లింక్‌ను పంపారు. లింక్ తెరిచిన తర్వాత ఫోన్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి ఖాతా నుంచి రూ.లక్ష వేర్వేరు ఖాతాలకు బదిలీ చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు, కరెంట్ బిల్లులు చెల్లించాలంటూ సైబర్ నేరగాళ్లు పంపుతున్న ఏపీకే ఫైల్స్‌ను తెరవవద్దని సైబర్ క్రైం అధికారులు సూచిస్తున్నారు.



గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్ రాజరాజేశ్వరి ఆలయంలో కాత్యాయనీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



భెల్ టౌన్‌షిప్‌లో అన్నపూర్ణాదేవి అవతారంతో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



ఎంఐజీ కాలనీ రామాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో అమ్మవారు



లక్ష్మీదేవి అవతారంతో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి



రాయదుర్గంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

దుర్గమ్మకు ఘన పూజలు

చందానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు దుర్గాదేవికి విశేష పూజలు చేశారు. వేముకుంటలో మిర్యాల ప్రీతం ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా, శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయాల్లో అమ్మవారిని లలితాదేవి అవతారంలో అలంకరించి కుంకుమార్చన, హోమం చేశారు. శివాజీనగర్ కట్టమైసమ్మ అమ్మవారిని కాత్యాయని దేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు.



వేముకుంటలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేస్తున్న మిర్యాల ప్రీతం తదితరులు



ఆల్విన్‌కాలనీ నల్లపోచమ్మ ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

రాయదుర్గంలో..

రాయదుర్గం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాయదుర్గంలో భరత్‌కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీలోని నల్లపోచమ్మ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం తాండవ కృష్ణశర్మ ఆధ్వర్యంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం అమ్మవారికి చండీహోమం, మంత్రపుష్పం నిర్వహించారు.

భెల్ టౌన్‌షిప్‌లో..

భెల్‌కాలనీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో వైభవంగా జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో గురువారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అవతారంతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. నిత్యపూజలతో పాటు, విశేష అభిషేకాలు అర్చనలు జరగగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం అమ్మవారికి విశేష వస్త్రాలంకరణ, పుష్పార్చన, చండీ సప్తశతి పారాయణం, చండీహోమం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. యోగేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో గురువారం యోగేశ్వరి అమ్మవారిని గాయత్రీదేవి అవతారంలో అలంకరించి పూజలు చేశారు. ఎంఐజీకాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ భవనం, రామాలయం, కామాక్షి అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.



పోచమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

తెలంగాణ సంస్కృతికి ప్రతీక 'బతుకమ్మ'



బతుకమ్మతో విద్యార్థిని



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి, ఉపకమిషనర్ శశిరేఖ తదితరులు

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పూలనే దేవతగా పూజించే గొప్ప వేడుక బతుకమ్మ అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ సర్కిల్ ప్రాజెక్ట్ అధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో గంగారం చెరువు కోనేరు వద్ద గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ, స్థానిక కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి, ఉపకమిషనర్ శశిరేఖ హాజరయ్యారు. భాగ్యనగర్ పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు బతుకమ్మలను తీసుకువచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే ఆడిపాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక, బతుకమ్మ అన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను ఓ దగ్గర పేర్చి దేవతాలుగా భావించి జరుపుకునే వేడుక తెలంగాణలో తప్ప ఇతర రాష్ట్రాల్లో లేదన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో..

రాయదుర్గం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి జీపీఆర్ క్వార్టర్స్‌లోని కేంద్రీయ విద్యాలయంలో గురువారం బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద బతుకమ్మలను తయారు చేసి తీసుకొచ్చి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పండిట్ దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ నాయకులు



దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పించిన బీజేపీ నాయకులు

పండిట్ దీన్‌దయాళ్‌కు ఘన నివాళి

రాయదుర్గం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కార్యాలయంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బీజేపీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉండటంతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శివసింగ్, హనుమంతునాయక్, సంజీవ, నరసింహ, బాలకృష్ణ, సురేందర్, బబ్లూసింగ్, శేఖర్, సుబ్రమణ్యం, శ్యామ్ యాదవ్, గోపాల్, విశాల్‌సింగ్ పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్‌లో..

మియాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ వ్యవస్థాపక సభ్యుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జితేందర్ మాట్లాడుతూ.. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఉపాధ్యాయుడిగా అవకాశం వచ్చినప్పటికీ, బోధనా వృత్తిని కాదని ఆర్ఎస్ఎస్‌లో చేరి ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. అంత్యోదయ సిద్ధాంతంతో చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు చేరాలనే సంకల్పంతో ప్రభుత్వాలు పనిచేయాలని కోరుకున్నటువంటి వ్యక్తి అని కితాబిచ్చారు. సేవా పక్షం డివిజన్ కో కన్వీనర్ ఆళ్ల వరప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకుడు కలివేముల మనోహర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభసభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్‌లు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూనియర్ న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హనుమంతరావు హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు పాల్గొన్నారు.



న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్, న్యాయవాదులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

చందానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రారంభించి పూర్తికాని పనులను, ప్రస్తుతం మందకొడిగా కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి, ఉపకమిషనర్ శశిరేఖ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో స్కూటీ పైనుంచి పడి వ్యక్తి మృతి



రతన్ (ఫైల్)

మియాపూర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్కూటీపై వెనుక కూర్చున్న వ్యక్తి మద్యం మత్తులో అదుపుతప్పి రోడ్డుపై పడిపోగా, అతడి చేతిలో ఉన్న మద్యం సీసా పగిలి మెడకు గుచ్చుకొని మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌లోని నదియా జిల్లా అలైపూర్ గ్రామానికి చెందిన రతన్ కిర్తోనియా(41) ఏడు నెలల క్రితం హైదరాబాద్‌కి వలస వచ్చాడు. కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీ సి బ్లాక్‌లో ఓ గదిని అద్దెకి తీసుకొని మరో ఇద్దరు స్నేహితులతో కలిసి నివాసం ఉంటూ హోటల్‌లో సర్వీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 23న రతన్ స్నేహితులతో కలిసి విందు చేసుకున్నాడు. మద్యం అయిపోవడంతో రతన్ రాత్రి న్యూ హఫీజ్‌పేట్‌లోని వైన్ షాప్ వద్దకు వెళ్లి మద్యం కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లేందుకు తన స్నేహితుడు సిబ్బుని స్కూటీ తీసుకునిరమ్మని చెప్పగా అక్కడకు వచ్చాడు. ఇద్దరూ స్కూటీపై వెళుతుండగా మైత్రి మెడికల్ హాల్ ఎదురుగా రాంగ్ సైడ్‌లో వెళ్తుండగా స్కూటీ వెనుక కూర్చున్న రతన్ కింద పడిపోయాడు. చేతిలో ఉన్న మద్యం సీసా పగిలి మెడకు గుచ్చుకోవడంతో తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు వెంటనే కొండాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడి మరో వ్యక్తి..



నాగరాజు (ఫైల్)

బాలానగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవజీవన్‌నగర్ (గీతానగర్)లో బుధవారం రాత్రి జరిగింది. బాలానగర్ సీఐ టి.నర్సింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. వైజాగ్‌కు చెందిన పాతరపల్లి నాగరాజు(44) కొన్ని సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి బాలానగర్ గీతానగర్‌లో లేథ్ మిషన్ వర్క్స్ పేరుతో వర్క్ షాపును నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి స్థానికంగా ఉన్న ఓ వైన్ షాపులో మద్యం తాగాడు. అక్కడి నుంచి వర్క్ షాపు వద్దకు వచ్చిన నాగరాజు మరోసారి షాపులోనే మద్యం తాగాడు. భవనం రెండో అంతస్తులో టాయిలెట్స్ ఉండడంతో మూత్ర విసర్జన కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుంచి వెళ్లాడు. మద్యం మత్తులో ఉండడం, రెండో అంతస్తులో రెయిలింగ్ లేకపోవడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయమైంది. కిందపడిన నాగరాజును స్థానికులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు ఎస్సై మహ్మద్ హాజీమియా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

బతుకమ్మ కుంట పనుల పరిశీలన

కూకట్‌పల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లచెరువులో బతుకమ్మ కుంట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్లచెరువును శేషాద్రినగర్ కాలనీవాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణారావు చొరవతో నల్లచెరువుకు పూర్వవైభవం వచ్చిందన్నారు. చెరువు మంచినీటితో కళకళలాడుతుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కూకట్‌పల్లి బతుకమ్మకు ఎంతో విశిష్టత ఉందన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం కుంటను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, యాదగిరిరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చింతలకుంట చెరువు వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

దుండిగల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దొమ్మర పోచంపల్లిలోని చింతల కుంట చెరువు వద్ద మున్సిపల్ అధికారులు గురువారం మాస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెరువులు, కుంటల వద్ద చెత్త వేయొద్దని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడొద్దని సూచించారు. ఎవరైనా అలాంటి ప్లాస్టిక్‌ను వాడితే ప్లాస్టిక్ నిషేధ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. చెత్తను రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని, ఎవరైనా వేస్తే సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా జరిమానా లేదా జైలు శిక్ష పడేలా చేస్తామని మున్సిపల్ రెవెన్యూ అధికారి నగేష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాద్విక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుభాష్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

షాపూర్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్‌లోని బీజేపీ కార్యాలయంలో గురువారం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 129 డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ మాట్లాడుతూ, ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సంస్కృతిక జాతీయవాదం, ఆర్థిక స్వయం అభివృద్ధి వంటి ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



పండిట్ దీన్‌దయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు మల్లారెడ్డి తదితరులు

బీజేపీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హి సేవా'

దుండిగల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ స్వచ్ఛతా హి సేవా ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లంపేటలోని మాల పోచమ్మ ఆలయ ప్రాంగణం, శంభీపూర్ మల్లన్న గుడి ప్రాంగణం, దుండిగల్ తండా -2 ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి హరిత వన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, కార్యక్రమాల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ ఎం.వెంకటేష్ నాయక్, ఎస్సీ మోర్చా దాసరి శ్యామ్‌రావు, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సీతారామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూముల స్థానంలో కొత్త పైప్‌లు వేయాలి

పేట్ బషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో మూసుకుపోయిన చెరువు తూముల స్థానంలో కొత్త పైపులు వేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కోరారు. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కొంపల్లి పురపాలక సంఘంలోని మొగుళ్లకుంట నుంచి ఊర చెరువులోకి, ఊర చెరువు లోంచి ఫాక్ సాగర్ చెరువులోకి నీరు చేరే తూములు మూసుకుపోయి వరద నీరు రోడ్లపై ప్రవహించడంతో అవి దెబ్బ తింటున్నాయని కలెక్టర్‌కు శ్రీశైలంగౌడ్ వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారీ వర్షాలు పడినప్పుడల్లా అపర్ణా పార్కు, గజానంద ఆదిత్యా పార్కు, నూజి వీడు సీడ్స్, అపర్ణాఫామ్‌గ్రో ప్రాంతాల్లో నీరు వచ్చి చేరుతోందని, దీంతో వర్షం నీరు పోయేలా 600ఎంఎం డయా పైప్‌ను ఈప్రాంతంలో వేస్తే ప్రజలకు ఇబ్బం దులు తొలగిపోతాయన్నారు. ఈ పైప్‌లైన్‌ను ఫాక్స్‌సాగర్ నాలా వరకు వేస్తే చాలా బాగుంటుందన్నారు. స్పందించిన కలెక్టర్ తన వినతిని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారని శ్రీశైలంగౌడ్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్



న్యాయదీక్షలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్, న్యాయవాదులు

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

కవాడిగూడ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను వెంటనే అందజేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయదీక్ష నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్‌లు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూనియర్ న్యాయవాదులకు ప్రతినెలా 15వేల స్టైఫండ్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హనుమంతరావు హామీఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు వేముల రామకృష్ణ, బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, న్యాయవాదులు తులసి రామ్, గిరీష్, శ్యామ్, సూర్య, సురేష్‌కుమార్, మహేంద్, నరేష్, నవీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రోడ్ల పక్కనే వ్యర్థాలు, చెత్త డంపింగ్

- వర్షాలకు కుళ్లిపోయి దుర్వాసన
- ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి
- అక్రమ డంపింగ్‌ను అడ్డుకోని అధికారులు

గాజులరామారం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రోడ్డు పక్కన మురుగు నీరు ప్రవహిస్తూ పందులకు ఆవాసంగా మారింది. గాజుల రామారంలోని అన్నపూర్ణేశ్వరి ఆలయం నుంచి మహాదేవపురం వచ్చే ప్రధాన రోడ్డులో మురుగు నీరు నిత్యం ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. ఐదు నెలలుగా ఇదే సమస్య ఉండటంతో స్థానికులు ఆ దారిలో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు గుర్తు తెలియని వ్యక్తులు దూర ప్రాంతాల నుంచి భవన నిర్మాణ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని ట్రాక్టర్లలో తీసుకొచ్చి ఈ ప్రాంతంలో డంప్ చేసి పోతున్నారు. స్థానికులు ఈ ట్రాక్టర్లను పట్టుకొని, జీహెచ్‌ఎంసీ అధికారులతో జరిమానాలు వేయించినా వారు తమ బుద్ధి మార్చు కోకుండా మళ్లీ చెత్తాచెదారం తెచ్చి పోస్తున్నారు.



రహదారి పక్కన చెత్త, పారుతున్న మురుగు నీరు

● గాజులరామారం డివిజన్‌లోనే కాకుండా చుట్టు పక్కల వేరే డివిజన్ల వారు రాత్రి వేళల్లో ఈ వ్యర్థాలను రోడ్డు పక్కవ పడేయడంతో గుట్టలుగా పేరుకుపోతోంది. వర్షాలకు పై కాలనీ నుంచి వస్తున్న వరద నీరు వ్యర్థాలపై నుంచి వెళ్లడంతో కుళ్లిపోయి దుర్వాసన రావడమే కాకుండా దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు అంటున్నారు. సాయంత్రం అయ్యిందంటే ఒకపక్క పందుల గోల, మరోపక్క దోమల విజృంభనతో ఇళ్లల్లో ఉండలేక పోతున్నామని స్థానికులు అంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఫిర్యాదు చేస్తే రెండు రోజులు ఆయా ప్రాంతాల్లో నిఘా ఉంచి , ఆ తర్వాత చేతులు దులిపేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పక్కన ఎవ్వరూ వ్యర్థాలను డంప్ చేయకుండా నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



పేట్‌బషీరాబాద్ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు



చిత్తారమ్మ ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

చండీహోమాలు.. కుంకుమార్చనలు

- వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్ర జ్యోతి): పేట్‌బషీరాబాద్‌లోని కట్టమైసమ్మ ఆలయం, రుక్మిణీ ఎస్టేట్‌లోని దుర్గా వినాయక వేంకటేశ్వరస్వామి ఆలయం, కు త్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రోజూ ఆయా ఆలయాల్లో చండీహోమం, కుంకు మార్చనలు నిర్వహిస్తున్నారు. గురువారం దుర్గా ఎస్టేట్‌లోని అమ్మవారిని గాయత్రి దేవిగా, పేట్‌బషీరాబాద్‌లోని అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

చిత్తారమ్మ ఆలయంలో...

షాపూర్‌నగర్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారంలోని చిత్తారమ్మ ఆలయంలోని అమ్మవారు గురువారం గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.



దుర్గా ఎస్టేట్‌లోని ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిజాంపేటలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

నిజాంపేట, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన డబ్బాలు, జ్యూస్ బండ్లను గురువారం ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు తొలగించి, వాటిని ట్రాఫిక్ వాహనాల్లో స్టేషన్‌కు తరలించారు. పెరిగిన వాహనాల రద్దీ నేపథ్యంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. దానికి తోడు రోజూ కురుస్తున్న వర్షాలు కారణంగా చిన్న చిన్న సమస్యలతో గంటల తరబడి రోడ్డుపై వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద కొనసాగుతున్న పనుల వలన రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతలను సీఐ ప్రశాంత్ కంకర పొడి పోయించి ప్రొక్లెయినర్ సహాయంతో చదును చేయించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న సీఐకు వాహనదారులు, స్థానికులు అభినందనలు తెలిపారు.



ఫుట్‌ఫాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఆదర్శవంతంగా నిజాంపేట కార్పొరేషన్

- అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వివేకానంద్ సమీక్ష

నిజాంపేట, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మౌలిక సదుపాయల కల్పనలో నిజాంపేట కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట కార్పొరేషన్ కార్యాలయంలో డివిజన్లు, కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మంజీర నీటి నిర్వహణ, బిల్లులు, వీధి దీపాల నిర్మాణం,సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, చెరువుల అభివృద్ధి, కాలనీల్లో వర్షపు నిలిచి పోవడం, నత్తనడకన సాగుతున్న బాచుపల్లి ఫ్లైఓవర్ పనుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో అధికారులతో సమీక్షించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 11 సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలతో నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లు, కాలనీల్లో ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంజీర నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పటుతో పాటు చెరువులను పునరుద్ధరించామన్నారు. రానున్న రోజుల్లో కూడా కార్పొరేషన్ పరిధిలోని మిగిలిన ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. బాచుపల్లి చౌరస్తాలో జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేసి, ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అదే విధంగా మౌలిక వసతుల కల్పనలో భాగంగా టెండర్లు పూర్తైన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని, చెరువులు, పార్కుల సుందరీకరణలో భాగంగా చెరువులకు రూ. 22 కోట్లు, 5 పార్కుల అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించామన్నారు. శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అభివృద్ధి చేయాలన్నారు. దోమలను నివారించేందుకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ నిర్వహించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీ, తహసీల్దార్ ఫూల్ సింగ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

బతుకమ్మ కుంట పనుల పరిశీలన

కూకట్‌పల్లి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లచెరువులో బతుకమ్మ కుంట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్ల చెరువును శేషాద్రినగర్ కాలనీవాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణారావు చొరవతో నల్లచెరువుకు పూర్వవైభవం వచ్చిందన్నారు. చెరువు మంచినీటితో కళకళలాడుతుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కూకట్‌పల్లి బతుకమ్మకు ఎంతో విశిష్టత ఉందన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం కుంటను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, యాదగిరిరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



దూలపల్లిలోని కాజో పరిశ్రమకు చెందిన ఎం శరత్‌కుమార్ రూ. 5 లక్ష విలువ చేసే సీసీ కెమెరాలకు సంబంధించిన సామాగ్రిని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు సీఐ విజయ్ వర్ధన్ ధన్యవాదాలు తెలుపుతూ మీరు అందజేసిన సీసీ కెమెరాలు నేర నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

-పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి)

జీడిమెట్ల డివిజన్‌లో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణం

- పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లో అక్రమ షెడ్ల నిర్మాణం జోరుగా సాగుతోంది. కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం అంతా నడుస్తున్నదనే ఆరోపణలు డివిజన్‌లో వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణం ఈ ప్రాంతంలో రోజు రోజుకూ పెరిగిపోతోంది. జీడిమెట్ల డివిజన్‌లోని మహానగర్ వెనుక అనుమతులు లేకుండానే ఓ షెడ్డు నిర్మాణం జరుగుతోందని అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికుడు ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలియజేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ స్థలానికి వెళ్లి పరిశీలించాల్సి అధికారులు తమ బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మహానగర్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న షెడ్

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ నేత కీలుకాని లక్ష్మణ్

షాపూర్‌నగర్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం పోరాడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల అక్రమ అరెస్టులను ఖండించాలని కుత్బుల్లాపూర్ మండల సీఐటీయూ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్న అంగన్‌వాడీ టీచర్లు ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రజాభవనానికి వెళ్లేందుకు పిలుపునిస్తే ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. సూరారం పోలీసులు స్టేషన్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడంపై కీలుకాని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని అన్నారు.



హెచ్ఏఎల్ కాలనీ ఓ వీధిలో సంచరిస్తున్న కుక్కలు

కుక్కల బెడదతో ప్రజలు భయాందోళన

షాపూర్‌నగర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం, సూరారం డివిజన్లలో కుక్కల బెడదను నివారించాలని ఆయా డివిజన్ల ప్రజలు కోరుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని హెచ్ఏఎల్ కాలనీ, ఆదర్శనగర్, సూరారం డివిజన్‌లో మార్కండేయనగర్, నెహ్రూనగర్, సంజయ్ గాంధీనగర్‌ల్లో కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్కూళ్లకు వెళ్లే చిన్నారులు, రోడ్డున వెళ్లే పాదచారులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు కుక్కలను తరలించడంలో తాత్సారం చేస్తున్నారని, బస్తీలు, కాలనీల్లో విపరీతంగా పెరిగిపోయిన కుక్కల బెడదను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి

దుండిగల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున తమ వంతు కృషి చేస్తానని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని బహదూర్‌పల్లి ఎస్సీ బస్తీలో గురువారం పర్యటించారు. కాలనీలోని అంబేద్కర్ భవన్ శిథిలమైంది. దీంతో కాలనీవాసులు వారం క్రితం ఆయనను కలిసి అంబేద్కర్ భవనాన్ని పరిశీలించాలని కోరారు. దీంతో గురువారం అంబేద్కర్ భవన్‌నాన్ని పరిశీలించిన హన్మంత్‌రెడ్డి.. సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా మరమ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింగరావు, జనరల్ సెక్రటరీ భిక్షపతి, మాజీ సర్పంచ్ ఎంశ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, శ్రావన్‌కుమార్, సంజీవరెడ్డి, కృష్ణమూర్తి, రంగారావు, వేణు, శ్రీరాములు, శ్రీనివాస్, వెంకటయ్య, ప్రభుకుమార్ కిషన్ ఉన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన..

కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని 120 గజాల కాలనీలో రూ. 12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భైరి ప్రశాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్, సింగిల్ విండోచైర్మన్ జి రాజు, డైరెక్టర్ నరేంద్ర, ప్రసాద్, నాగరాజుయాదవ్, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్‌రెడ్డి, రాజేష్ ఉన్నారు.

బౌరంపేట సొసైటీ ఆదాయం రూ. 51.91 లక్షలు

- అధ్యక్షుడు బాల్‌రెడ్డి వెల్లడి

దుండిగల్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు మిద్దెల బాల్‌రెడ్డి అధ్యక్షతనగురువారం జరిగింది. 2024-25 సంవత్సరానికి సంబంధించి పరిపాలన నివేదికను, ఆదాయ వ్యయాలు, లాభనష్టాలు, ఆ స్తి హక్కులను సమావేశంలో ఆమోదించారు. సంఘం నికర లాభం రూ. 51.91 లక్షలు ఆర్జించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ దుండిగల్‌లో పాడి ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను పెడతామని రైతులకు హామీ ఇచ్చారు. ఎరువులు, విత్తనాల సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా . ఎరువులు, విత్తనాల సకాలంలో పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో సంఘ కార్యదర్శి సయ్యద్ అసదుల్లా, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, డైరెక్టర్లు భీమ్‌రెడ్డి, కృష్ణయ్య, మహిపాల్‌రెడ్డి, పద్మావతి, ఇంద్రసేనారెడ్డి, యాదయ్య, పోచమ్మ, జీతయ్య, మోహన్‌నాయక్, శ్రీనివాస్ యాదవ్, సంఘ పరిధిలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీడిమెట్ల డీఐ కనకయ్య బదిలీ

జీడిమెట్ల,సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కనకయ్య బదిలీ అయ్యారు. ఈయనను రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఔట్‌పోస్టు ఎస్‌హెచ్ఓగా బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశా రు. రాయదుర్గం పోలీసు స్టేషన్ లో డీఐగా పని చేస్తున్న సీహెచ్ ధనుంజయ్‌ను కనకయ్య స్థానంలో ఇక్కడ నియమించారు.



సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్యలను సన్మానించిన పవన్‌కల్యాణ్ అభిమానులు, థియేటర్ యాజమాన్యం

జీడిమెట్ల సీఐ, డీఐలకు సత్కారం

జీడిమెట్ల,సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఓజీ చిత్రం బెనిఫిట్స్ షో సందర్భంగా జీడిమెట్ల భుజంగ థియేటర్‌లో గురువారం రాత్రి సాంకేతిక సమస్య రావడంతో ప్రదర్శన నిలిచిపోయింది. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య థియేటర్‌లో ఉన్న 14 వందల మంది ప్రేక్షకులను సముదాయించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. థియేటర్ యాజమాన్యంతో చర్చించి అర్ధరాత్రి 1.30 గంటలకు మళ్లీ ప్రత్యేక షో వేయించారు. దీంతో థియేటర్ యాజమాన్యం, పవన్‌కల్యాణ్ ఫ్యాన్స్ కలిసి గురువారం సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్యకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.